
### యౌవ్వనులకు మరియు పెద్దలకు

# మిషను పొలపు వార్తలు

### ఇంటర్ - యూరోపియన్ డివిజను




**మూడవ త్రిమాసము**

**జూలై, ఆగష్టు, సెప్టెంబరు- 2026**

అనువాదం :

**డాఫోడిల్ & ఎమరాల్డ్**

# విషయసూచిక

**ఆస్ట్రియా**

1వ నివేదిక - **ఒక నూతన జీవిత కానుక** .......................................................**5**

జూలై 04

2వ నివేదిక -**టీ మరియు సెల్ ఫోన్లు**..............................................................**8**

జూలై 11

**స్పెయిన్**

3వ నివేదిక - **పరలోకంలో కుదర్చబడిన జంట** ............................................**10**

జూలై 18

4వ నివేదిక - **హనోకు కల, భాగం 1**.............................................................. **13**

జూలై 25

5వ నివేదిక -**హనోకు కల, భాగం 2** ..............................................................**16**

ఆగష్టు 01

**బల్గేరియా**

6వ నివేదిక - **అంతుచిక్కని నిర్మాణ అనుమతి**............................................**19**

ఆగష్టు 08

7వ నివేదిక -**మొదటి ఎడ్వెంటిస్ట్ కిండర్‌గార్టెన్** ........................................ **21**

ఆగష్టు 15

8వ నివేదిక -**సోఫియాకు ఇష్టమైన పుస్తకం** ...............................................**24**

ఆగష్టు 22

9వ నివేదిక - **దేవుడు పొరపాట్లు చేయడు** ............................................ **27**

ఆగష్టు 29

10వ నివేదిక -**పగిలిన కప్పు**.......................................................................**30**

సెప్టెంబరు 05

11వ నివేదిక - **కన్నీరు కార్చిన ఉపాధ్యాయురాలు** ...................................**32**

సెప్టెంబరు 12

**రోమేనియా**

12వ నివేదిక -**ఇద్దరు తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్‌గా** .................................... **35**

సెప్టెంబరు 19

13వ నివేదిక - **13వ సబ్బాతు -**

**చూచుట ద్వారా కాదు, విశ్వాసం ద్వారా నడక** ................. **38**

సెప్టెంబర్ 26

## సంపాదక కార్యనిర్వహణ వర్గము

| | | |
|---|---|---|
| **ఆండ్రూ మెక్‌ఛెస్‌ని** | : | సంపాదకుడు |
| **వెండీ ట్రిమ్** | : | సహాయ సంపాదకులు |
| **ఎమిలి హార్డింగ్** | : | కూర్పు డిజైనింగు |

## ఎడ్వెంటిస్టు సేవ శాఖ కార్యాలయం

| | | |
|---|---|---|
| **గేరీ క్రూస్** | : | డైరెక్టరు |
| **రిక్ కాజియుర** | : | సమాచార డైరెక్టరు |
| **హోమర్ ట్రెయారిటిన్** | : | అధ్యయన కేంద్రము డైరెక్టరు |

## సమాచార శాఖ కార్యవర్గం

| | | |
|---|---|---|
| **ఆండ్రూ మెక్ షెన్సి** | : | సంపాదకులు, మిషను పొలఫ్ర |
| **లారీ ఫావ్వో** | : | ప్రొజెక్టు మేనేజరు |
| **కైలా ఇవర్టు** | : | ప్రొజెక్టు మేనేజరు |
| **రికి ఆలివర్సు** | : | వీడియో ప్రొడ్యూసరు |
| **డొన్నా రోడిల్** | : | సహాయ సంపాదకురాలు |

**వెబ్‌సైట్ : www.adventist.mission.org.**

# ప్రియమైన సబ్బాతు బడి నాయకులకు

ఈ త్రిమాసం యొక్క మిషను పొలపు వార్తలు ఇంటర్ –యూరోపియన్ డివిజను నుండి వచ్చుచున్నవి. ఈ డివిజను 20 దేశాలలో జరుగుచున్న సెవెంత్–డే ఎడ్వెంటిస్ట్ చర్చి యొక్క పనిని పర్యవేక్షిస్తుంది.

అవి: అండోరా, ఆస్ట్రియా, బెల్జియం, బల్గేరియా, చెక్ రిపబ్లిక్, ఫ్రాన్స్, జర్మనీ, జిబ్రాల్టర్, ఇటలీ, లీచెస్ స్టైన్, లక్సెంబర్గ్, మాల్టా, మొనాకో,పోర్చుగల్, రొమేనియా, శాన్ మారినో, స్లోవేకియా,స్పెయిన్, స్విట్జర్లాండ్, మరియు వాటికన్ సిటీ.

ఈ డివిజను నందు  34.3 కోట్ల మంది ప్రజలు నివసిస్తున్నారు,వారిలో 1,82,411 మంది ఎడ్వెంటిస్టులు ఉన్నారు. అంటే, ప్రతి 1,880 మందికి ఒక ఎడ్వెంటిస్ట్  నిష్పత్తిలో ఉన్నారు.

ఈ త్రిమాసంయొక్క పదమూడవ సబ్బాతు  కానుకలను క్రింద పేర్కొనబడిన నాలుగు దేశాలలోని  ఐదు ప్రాజెక్టులకు వినియోగించ బడును.

1. కిండర్ గార్టెన్, సోఫియా, బల్గేరియా
2. యూత్ క్యాంప్, చర్చ్ క్యాంప్ మరియు శిక్షణా కేంద్రం కోసం స్థలం, బెల్జియం
3. వసతి గృహం, ఇటాలియన్ ఎడ్వెంటిస్ట్ యూనివర్సిటీ విల్లా అరోరా, ఫ్లోరెన్స్, ఇటలీ
4. రొమేనియాలోని మాసియా మరియు పెరెటులలో పాఠశాలలు

మిషను పొలపు వార్తల నివేదికలు మీ సబ్బాతుబడికి అనుగుణంగా మార్చుకోగలిగేలా ఉద్దేశించబడ్డాయి, కాబట్టి మీ ప్రేక్షకులకు ఏది ఉత్తమంగా అనిపిస్తుందో ఆ విధంగా కథను చెప్పడానికి సంకోచించకండి.

ఇతరులను మిషన్–మైండెడ్‌గా ఉండమని ప్రోత్సహించినందుకు ధన్యవాదాలు!

ఇట్లు
క్రీస్తునందు మీ సేవకులు
**ఆండ్రూ మెక్‌చెస్నీ**
సంపాదకులు, మిషను పొలపు వార్తలు



1వ నివేదిక జూలై 4, 2026

# ఒక నూతన జీవిత కానుక

**యువర్గెన్ - ఆస్ట్రియా**

**సంపాదకుని సందేశం :** ఈ వారం మిషన్ కథనం, బ్రానౌలో ఉన్న సెవెంత్–డే ఎడ్వెంటిస్ట్ క్యాంపస్, 'బోగెన్హోఫెన్' గురించి వివరిస్తుంది; ఈ క్యాంపస్‌లో ఒక ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల మరియు థియాలజి (వేదాంత) కళాశాల ఉన్నాయి. ఈ విద్యా సంస్థ ,క్వార్టర్లీ మిషన్ ప్రాజెక్ట్ కానుక'గా కూడా పిలువబడే 1986 నాటి 'పదమూడవ సబ్బాతు కానుక' నుండి కొంత సహాయాన్ని పొందింది.

యువర్గెన్ కు ఉన్న చెడు ప్రవర్తనను బట్టి, అతనిని ఆస్ట్రియాలోని ఉన్నత పాఠశాల నుండి బహిష్కరించారు.

ఆస్ట్రియాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో విద్యార్థుల ప్రవర్తన ఆధారంగా గ్రేడ్లు ఇచ్చేవారు, కానీ యువర్గెన్ కు అధికారులతో సమస్య ఉండటం మరియు తరచుగా తరగతులకు గైర్హాజరు కావడం వల్ల అతను పరీక్షలలో ఫెయిల్ అయ్యాడు. అతని ప్రవర్తన మరియు తక్కువ గ్రేడ్ రావడంతో, అతను పట్టభద్రుడవ్వడానికి కేవలం ఒక సంవత్సరం ముందు, యువర్గెన్ ను పాఠశాల నుండి పంపించివేశారు.

యువర్గెన్ వేరే ఇంకొక పాఠశాలలో చేరడానికి ప్రయత్నించాడు, కానీ అది కుదరలేదు. అయితే, ఆ హైస్కూల్ ప్రిన్సిపాల్ అతని పట్ల సానుభూతి చూపి, "బోగెన్ హోఫెన్లో ప్రయత్నించు, వాళ్ళు నిన్ను చేర్చుకోవచ్చు " అని ఆయన అన్నారు.

యువర్గెన్ మరియు అతని తల్లిదండ్రులు, ఒక సెవెంత్ డే ఎడ్వెంటిస్ట్ క్యాంపస్ యైన బోగెన్ హోఫెన్ కు వెళ్లారు. మతపరమైన నేపథ్యం లేని కుటుంబం నుండి వచ్చిన యువర్గెన్, ఈ పాఠశాల విద్యార్థులను దేవునితో ఒక సంబంధాన్ని పెంపొందించుకునేలా ప్రోత్సహిస్తుందని తెలుసుకుని ఆశ్చర్యపోయాడు. నిజానికి

అతనికి అక్కడ చదవాలని పెద్దగా ఆసక్తి లేదు, కానీ కనీసం ఒక్కసారి ప్రయత్నించి చూడమని అతని తండ్రి అతన్ని కోరారు. అందుచేత యువర్జెన్ అక్కడ ఉండటానికి అంగీకరించాడు.

అతను పన్నెండవ తరగతిలో చేరి తన చదువును కొనసాగించే అవకాశం ఉన్నప్పటికీ, పదకొండవ తరగతిని మళ్ళీ చదవాలని నిర్ణయించుకున్నాడు. ఆ సెవెంత్ డే ఎడ్వెంటిస్ట్ పాఠశాలలో అతను గడిపిన రెండేళ్ల కాలంలో, అతని జీవితం అనేక విధాలుగా మారిపోయింది. తనకు తెలియకుండానే, అతను పంది మాంసం తినడం మరియు మద్యం సేవించడం మానేశాడు. అది ఎలా జరిగిందో అతనికి కచ్చితంగా తెలియదు---అది అలా జరిగిపోయింది, అంతే.

యువర్జెన్ బైబిల్ తరగతులకు హాజరైనప్పటికీ, హైస్కూల్ రోజుల్లో దేవుని గురించి పెద్దగా ఆలోచించేవాడు కాదు. కానీ పాఠశాల విద్య పూర్తి చేసిన తర్వాత, అతను బోగెన్ హోఫెన్ లో ఏడాదిన్నర కాలం పాటు సాగే ఒక ఆరోగ్య శిక్షణా కార్యక్రమంలో చేరాడు. మంచి ఆరోగ్యానికి సంబంధించిన సూత్రాలను నేర్చుకుంటున్న కొద్దీ, "ఈ ఎడ్వెంటిస్టులు అసలు దేనిని విశ్వసిస్తారు?" అని అతను ఆలోచించడం మొదలుపెట్టాడు.

అతనికి ఒక బైబిల్ దొరికింది, మరియు మొదటిసారిగా దానిని మొదటి నుండి చివరి వరకు చదివాడు. ఆ అనుభవం అతనిలో అనేక ప్రశ్నలను రేకెత్తించింది, మరియు అతను తన తోటి విద్యార్థి, బైబిల్ అధ్యయనం చేద్దామని చేసిన ప్రతిపాదనను అంగీకరించాడు. ఆ ఇద్దరు యువకులు దానియేలు ప్రవచనాలతో బైబిల్ అధ్యయనాలను ప్రారంభించారు.

యువర్జెన్ ఆశ్చర్యపోయాడు. తేదీలన్నీ ఎలా సరిపోయాయో, మరియు యేసు రెండవ రాకడను గురించి చెప్పిన ప్రవచనాలు తప్ప మిగతా ప్రతీ ప్రవచనం ఎలా నెరవేరిందో అతను చూశాడు. అంతా అర్థవంతంగా అనిపించింది. బైబిల్ నిజమై ఉండాలి! అని అతను అనుకున్నాడు.

సహజంగా అతడు తీసుకొనవలసిన తదుపరి నిర్ణయమేదనగా, సృష్టికర్త

అయిన దేవుని ఉనికిని అంగీకరించడం. అతని కుటుంబం మతపరమైనది కానప్పటికీ, అతను దేవునికి తన హృదయాన్ని సమర్పించి బాప్తిస్మం తీసుకున్నాడు.

యువర్జెన్ క్రైస్తవుడయ్యాడని తెలుసుకున్నప్పుడు వారి బంధువులు కొందరు అతన్ని ఎగతాళి చేశారు. అతను సన్యాసిలా జీవించాలని అనుకుంటున్నాడా లేదా విద్యుత్ సౌకర్యము , ఎలక్ట్రానిక్స్ లేని పల్లెటూరికి వెళ్ళిపోతాడా అని వారు అతన్ని గేలి చేశారు. కానీ క్రీస్తు అతని జీవితంలో తీసుకువచ్చిన మార్పును చూసినప్పుడు, అతని యడల వారి వైఖరి మారింది.

అతని తండ్రి అతన్ని బోగె హోపెన్ పంపినందుకు ఎప్పుడూ చింతించలేదు, అది యువర్జెన్ జీవితంలో తీసుకున్న ఉత్తమ నిర్ణయం అని అన్నారు. ఈ రోజు, యువర్జెన్ తల్లి సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ బైబిల్ స్టడీ గ్రూప్‌లో సభ్యురాలు.

ఇప్పుడు 36 ఏళ్ల యువర్జెన్, తాను అడ్వెంటిస్ట్ పాఠశాలలో చదివినందుకు కృతజ్ఞతతో ఉన్నాడు. “నేను విద్యార్థిగా ఉన్నప్పుడు, అది ఎంత గొప్ప ఆధిక్యమో నాకు తెలియలేదు, అయితే ఇప్పుడు నాకు తెలుసు.” అని అతను చెప్పాడు. నేను బోగెన్ హోపెన్‌లో చదువుకున్నందుకు సంతోషంగా ఉన్నాను. అది నా జీవితాన్ని మార్చివేసింది.”

మీ పదమూడవ సబ్బాతు కానుకలకై కృతజ్ఞతలు. ఈ కానుకలను క్వార్టర్లీ మిషన్ ప్రాజెక్ట్ కానుక అని కూడా పిలుస్తారు. ఇవి యువర్జెన్ వంటి వారిని క్రీస్తు వద్దకు నడిపించడానికి సహాయపడును.

ఆస్ట్రియాలోని బ్రౌనౌ సమీపంలో ఉన్న బోగెన్ హోపెన్, బాలికల వసతి గృహాన్ని ప్రారంభించడానికి 1986 నాటి 13వ సబ్బాతు కానుకలలో కొంత భాగం వినియోగించబడినది.

ఈ త్రిమాసము యొక్క 13 వ సబ్బాతు కానుకలు, ఆస్ట్రియాతో సహా ఇంటర్-యూరోపియన్ డివిజన్ అంతటను జరుగుచున్న మిషన్ పనికి మద్దతు ఇవ్వడానికి సహాయపడుతుంది.